# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

- తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి
- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**కరీంనగర్, మే 16(నినాదం న్యూస్) :** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని , వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్న విషయం ప్రజలకు చెప్పాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్ని బ్యాగ్లు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. తడిచిన ధాన్యాన్ని కూడా రైతు సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. రైతుల దగ్గర నుంచి మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు చేయడం ప్రాధాన్యతగా అత్యవసర పరిస్థితుల్లో డిఫాల్ట్ రైస్ మిల్లర్లకు దానం కేటాయింపు చేయడానికి అనుమతులు కూడా కలెక్టర్లకు జారీ చేస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తో పాటు అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు, పౌర సరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సహకార అధికారి రామానుజం పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం

**- సిపిఐ మండల కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి**



**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో :** అసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కంచుకోట శాఖ మహాసభలను శాఖ కార్యదర్శి ఎర్రం మురళి జెండావిష్కరించి శాఖ సభలను ప్రారంభించారు ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి మాట్లాడు తూ దేశంలో పాలకులు మతం పేరుతో, కులం పేరుతో ప్రజలను విడదీస్తూ ప్రజలను కార్పోరేట్ల దోపిడీకి వదిలేస్తున్నారని, ప్రజల ఏ ఒక్క మౌలిక సమస్యను పరిష్కరించకపోగా, దేశ సంపదనంతా అదానీ,అంబానీలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. పాలకుల పక్షపాత వైఖరిని ఎండగడుతూ నిత్యం పేదల సమస్యలపై స్పందిస్తున్న కమ్యూనిస్టు పార్టీలను ప్రజలు ఆదరించాలని, పాలకులు చేస్తున్న విడదీసే కుట్రలను ప్రజలంతా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పేద ప్రజల హక్కుల కోసం, భూమికోసం,భుక్తి కోసం పోరాటం చేస్తున్నదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం ఎన్నో త్యాగాలు చేసిందని ఓట్ల కోసం సీట్ల కోసం కాకుండా ప్రజల సేవ కోసం పనిచేసే పార్టీ ఒక సిపిఐ మాత్రమేనని ఆ పార్టీ మహాసభల విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తాళ్లపెల్లి దివాకర్,మండల కౌన్సిల్ సభ్యులు, శాఖ సభ్యులు మహేష్,రాకేష్,శ్యామ్,శంకర్,నరేష్,సాయి,దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు

- హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా పకడ్బందీ చర్యలు
- ధాన్యం కొనుగోలు, రేషన్ కార్డుల జారీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ఖమ్మం, మే16(నినాదం న్యూస్):** యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమీషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి, కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియాలో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటీవ్ వార్తలపై స్పందించాలని, సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన గన్నీ బ్యాగ్ లు, టార్పాలిన్ కవర్లు అందుబాటు లో పెట్టాలని అన్నారు. రైస్ మిల్లర్లతో కలెక్టర్, ఉన్నతాధికారులు చర్చించాలని, జిల్లాలలో అవసరమైతే ఇంటర్మీడియట్ గోదాములకు కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని అన్నారు. అకాల వర్షాలు కారణంగా రైతులు నష్టపోకుండా నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. 2025, జనవరి 26 తర్వాత మన రాష్ట్రంలో నూతనంగా 1,57,467 రేషన్ కార్డులను పంపిణీ చేశామని, మీసేవ కేంద్రాలు, ప్రజాపాలన కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ధాన్యం పెండింగ్ లో ఉన్నదని, కొనుగోలు సజావుగా పూర్తి చేయాలని, మిల్లర్ల వద్ద తరుగు తీయకుండా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. రవాణా కాంట్రాక్టర్ లతో చర్చించి నిర్దేశించిన మేర వాహనాలు కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి ధాన్యం కొనుగోలు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, రైస్ మిల్లుల వద్ద తరుగు లేకుండా చూడాలని అన్నారు. గన్ని బ్యాగులు సమస్య రాకుండా చూసుకోవాలని, రవాణా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లాలని మంత్రి తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూలి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలెక్టర్లు ప్రణాళిక బద్ధంగా యాసంగి పంట కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని సీఎస్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెగ్యులర్ గా కలెక్టర్లు తనిఖీ చేయాలని, క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే చిన్న, చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రతి రోజు జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ పురోగతిపై మీడియాకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు వస్తే వెంటనే పరిష్కరించి ఆ సమాచారం కూడా రైతులకు మీడియా ద్వారా తెలియ జేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిపౌర సరఫరాల శాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూలి రాష్ట్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా 7 లక్షల 70 వేల 477 మంది రైతుల నుంచి 49 .53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 8 వేల 42 కోట్లు మద్దతు ధర క్రింద చెల్లించామని అన్నారు. తం కంటే అధికంగా ఈ యాసంగి సీజన్ లో మనం ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. మే 15 నాటికి 2022-23 రబీ సీజన్ లో 25.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 2023-24 రబీ సీజన్ లో 32.93 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, 2024-25 రబీలో 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అన్నారు. ప్రతి రోజు అదనపు కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని అన్నారు. మే నెలాఖరు నాటికి పకడ్బందిగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. వార్తా పత్రికలు, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని అన్నారు. ధాన్యం రవాణాకు వాహనాల ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలెక్టర్, ఆర్.టి.ఓ , పోలీస్ అధికారులు సమన్వయంతో ఖాళీగా ఉన్న లారీలను పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలుకు కేటాయించాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం బస్తాల అన్ లోడింగ్ ఆలస్యం కాకుండా చూడాలని, హమాలీల కొరత ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేకంగా మానిటర్ చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు తాలు, తరుగు పేరు మీద ఎటువంటి కోతలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని బ్యాగులు ఉండాలని రైతులకు నేరుగా ఇవ్వవద్దని, మనం కొనుగోలు చేసిన ధాన్యంనింపేందుకు మాత్రమే వినియోగించాలని అన్నారు. గత ఆరు నెలల కాలంలో రేషన్ తీసుకోక పోవడం, ఇతర రాష్ట్రాలకు చెందిన డూప్లికేట్ బెనిఫిషరీ, చనిపోయిన వారి పేర్లు ఉండటం వంటి వివిధ కారణాల వల్ల భారత ప్రభుత్వం నుంచి వచ్చిన సమాచారం ప్రకారం 96 వేల 240 రేషన్ కార్డుల పరిధిలోని లక్షా 62 వేల 777 మంది లబ్ధిదారులు అనుమానాస్పదంగా ఉన్నారని, జిల్లాల వారీగా సంబంధిత జాబితా అందించామని, వీటిపై విచారణ చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్ ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల తరలిస్తున్న వారిపై కేసు నమోదు



**భీమదేవరపల్లి మే 16 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ తండా వద్ద శుక్రవారం రోజు పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిని వాహనంతో సహా పట్టుకుని కేసు నమోదు చేసిన ఘటన స్థానికంగా చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని రామ్ నగర్ తండా వద్ద శుక్రవారం రోజు పోలీసులు ట్రైనీ ఎస్సై హేమలత ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా హుస్నాబాద్ నుండి హనుమకొండ వైపు వస్తున్న వాహనంలో మూగ జీవాలను తరలిస్తున్న, జాఫర్ ఇబ్రహీం సదానందం అనే ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి బొలెరో వాహనం ను అదుపులోకి తీసుకొని మూగజీవాలను గోశాలను తరలించినట్లు వంగర ఎస్సై దివ్య తెలిపారు. ఈ తనిఖీలలో పోలీస్ కానిస్టేబుళ్లు రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఉత్తమ వాసవి జిల్లాగా వి 104 ఏ జిల్లా ఎంపిక



**నేరేడుచర్ల మే16(నినాదం న్యూస్) :** అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను వాసవి జిల్లాలో వి 104 ఏ జిల్లా ఉత్తమ జిల్లాగా ఎంపికైనట్లు వాసవి క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ప్రకటించారు. గత ఐదు నెలలుగా వాసవి క్లబ్ నిర్దేశించిన సేవా కార్యక్రమాలు గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ఆధ్వర్యంలో విశేష సేవలు అందించినందుకు ఉత్తమ జిల్లాగా ఎంపికైనట్లు ఇటీవల వైజాగ్ లో జరిగిన ఐజిబి సమావేశంలో వెల్లడించారు. వాసవి క్లబ్ 32 జిల్లాలో అత్యధికంగా కే సి జి ఎఫ్,ఐపిసి సభ్యత్వాల నమోదు,నూతన క్లబ్బుల ఏర్పాటు,వాసవి వనిత క్లబ్బుల సభ్యత్వ సేకరణ తదితర అన్ని రంగాలలో అగ్రగామిగా సేవలందించినందుకు ఉత్తమ జిల్లాగా ఎంపిక చేశారు. ఉత్తమ జిల్లాగా ఎంపిక కావడం పట్ల అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి తో పాటు క్యాబినెట్ టీం ను అభినందించారు. స్థానిక వాసవి వనిత క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# పేదల పాలిట పెన్నిధి ముఖ్యమంత్రి సహాయనిధి పథకం

- 27 లక్షల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన నేతలు
- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 16 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరు అయిన సుమారు 27 లక్షల రూపాయల విలువగల 78 చెక్కులను పలు డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేదల పాలిట పెన్నిధిగా ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, రషీదా మహమ్మద్ రఫీ, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్ ,ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కుంట సిద్ధిరాములు, గుబ్బల లక్ష్మీనారాయణ, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య యాదవ్, నదీమ్ రాయ్, ఇస్మాయిల్, యేసు, సుధాకర్, అఖిల్, బస్వరాజ్, ప్రభాకర్ గుప్తా, విజయ్ హరీష్, గణేష్, బాల మల్లేష్, బొంబాయి శ్రీను, చిన్న, మహిళా నాయకురాలు పద్మా, సుధా, లబ్ధిదారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఈజిప్టై దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి

- జాతీయ డెంగ్యూ వ్యాధి దినం సందర్భంగా అవగాహన కార్యక్రమం
- అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సౌకర్యం ఉంది
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ





**మేడ్చల్ మల్కాజిగిరి, మే16,(నినాదం న్యూస్):** మే 16 జాతీయ డెంగ్యూ దినం.. సందర్భంగా మల్కాజిగిరి జిల్లాలోని అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా స్థాయి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి పాల్గొని మాట్లాడుతూ దోమ కాటు వల్ల వచ్చే వ్యాధుల గురించి, ముఖ్యంగా ఏడీస్ ఈజిప్టై దోమ కాటు వల్ల డెంగ్యూ వ్యాధి సంక్రమిస్తుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చికిత్స అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే , దోమల పెరుగుదలను నియంత్రించేందుకు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గృహ సందర్శనల సమయంలో దోమల లార్వాలను నిర్మూలించే పద్ధతులు (ఏ ఎల్ ఓ యాక్టివిటీస్)ను జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి అమలు చేయాలని సూచించారు. జిల్లా ఎన్‌సివిబిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ వై. శ్రీదేవి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను, ముఖ్యంగా డెంగ్యూను అరికట్టేందుకు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఫీల్డ్ స్థాయిలో చురుకుగా పనిచేయాలని తెలిపారు. దోమల లార్వాలు పెరగకుండా, అవి దోమలుగా మారకముందే నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేత మాట్లాడుతూ.., డెంగ్యూ జ్వరం లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పల్లె దవాఖాన లేదా బస్తీ దవాఖానలకు వెళ్లి ఉచిత పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన మందులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ , మల్కాజిగిరి జిహెచ్ఎంసి సీనియర్ ఎంటమాలజీ అధికారి వెంకటేశ్వర్ డివిజన్ సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు, కీసర డివిజన్ సబ్ యూనిట్ అధికారి కె. వినోద్ కుమార్, జిల్లా కళాజాత బృందం, హెల్త్ సూపర్వైజర్లు టి. గొంగడయ్య, అరుణ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఇతరులు పాల్గొన్నారు.

# రాంపల్లి చౌరస్తా నుండి చలో ట్యాంక్ బండ్ కార్యక్రమం

**- నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి**



**కీసర ప్రతినిధి, మే 16, (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ట్యాంక్‌బండ్ వద్ద నిర్వహించనున్న 'చలో ట్యాంక్‌బండ్' కార్యక్రమానికి కుల, మత, పార్టీలకతీతంగా అందరూ సహకరించాలని నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. రాంపల్లి చౌరస్తా నుండి సాయంత్రం ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. భారత సైనికులు దేశం కోసం చేస్తున్న కృషిని యావత్ ప్రపంచం కొనియాడుతోందని, వారికి సంఘీభావంగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయని, ఆయనకు మద్దతుగా ఈ కార్యక్రమానికి అందరూ తరలిరావాలని కౌకుట్ల చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశభక్తిని చాటే ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.